# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 256 | హైదరాబాద్ | ఆదివారం | 02- 02 -2025 | పేజీలు - 6 | వెల.4/-


# వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..
# 12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ

## రూ. 50,65,345 కోట్లతో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రూపకల్పన



- చిన్న తరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- రైతుల కోసం మరో కొత్త పథకం
- కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
- 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్
- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ
- సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు
- 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు అందచేత
- వరుసగా ఎనిమిదవసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్ర మంత్రి
- దేశమంటే మట్టి కాదోయ్..దేశమంటే మనుషులోయ్ గురజాడ మాటలతో బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం

వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహ మిస్తూ.. అన్నదాతలకు అండగా నిలిచేలా భరోసానిస్తూ...కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ కేంద్ర వార్షిక బడ్జెట్2025-26ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వైద్య విద్యార్థులకు తీపి కబురు అందించారు. మొత్తం రూ. 50,65,345 కోట్లతో 2025-26 ఏడాది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ప్రధానంగా మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట లభించింది. రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. అలాగే రక్షణ శాఖకు అధికంగా నిధులు కేటాయించింది. లోక్‌సభలో ఎనిమిదోసారి బడ్జెట్‌ను కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలను ఉటంకిస్తూ...బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎగుమతులు, పెట్టుబ డులు సహా ఆరురంగాల్లో సమూల మార్పులు చేశారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. హోమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, ఐఐటి, ఐఐఎంలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కుబడ్జెట్ లో నిధులు కేటాయించారు. తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్ లో చేయూతనిచ్చారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయస్థాయి ప్రణాళిక రూపొందిస్తు న్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్‌లో మిగతా 2లో..

# బడ్జెట్‌లో తెలంగాణకు
# మరోసారి అన్యాయం

- మొత్తంగా గుండుసున్నా చుట్టిన కేంద్రం
- ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, మూసీలకు దక్కని నిధులు
- ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్‌లో పెద్దపీట
- పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామన్న సిఎం రేవంత్



2 లో

# దేశ అభివృద్ధి
# జర్నీలో ఇదొక మైలురాయి



- 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చేలా బడ్జెట్
- పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయి
- వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుంది
- బడ్జెట్‌పై ప్రధాని మోడీ విశ్లేషణ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1ప్రజాక్షేత్రం:

నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. ఎన్డీయే సర్కార్ కేంద్రంలో వరుసగా మిగతా 2లో..

# మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్

- పేదలు, మధ్యతరగతితో పాటు ఉద్యోగులకు మేలు
- వివిధ కేటాయింపులతో తెలంగాణకు కూడా వాటా
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరణ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1ప్రజాక్షేత్రం:

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్.. మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ ద్వారా తెలంగాణకు జరిగే లబ్దిని వివరించారు. 'ఈ బడ్జెట్ ఎంతో ప్రత్యేకమైంది. పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పనకు కేంద్రం ప్రాధాన్యం మిగతా 2లో..

## బిజెపితో సిఎం రేవంత్
# చీకటి ఒప్పందం

- బడ్జెట్‌లో అన్యాయం జరిగినా నిలదీయలేరు
- తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెట్టిన జాతీయ పార్టీలు
- బడ్జెట్ కేటాయింపులపై ఘాటుగా స్పందించిన కెటిఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి 1ప్రజాక్షేత్రం:

జాతీయ పార్టీలు ఎప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్‌తో మరోసారి రుజువైందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ రెండు పార్టీల నుంచి చెరో ఎనిమిది మంది ఎంపీలను మిగతా 2లో...

# ఇదో దివాళాకోరు బడ్జెట్

- బుల్లెట్ గాయానికి బ్యాండేజీ వేసినట్లుంది
- బడ్జెట్‌పై ఎక్స్ వేదికగా రాహుల్ విమర్శలు

2 లో



## 75 ఏళ్లలో ఏనాడూ
# ఇలాంటి బడ్జెట్ చూడలేదు

- కేంద్రం రైతు, పేద, మధ్యతరగతి అనటానికి బడ్జెటే సాక్ష్యం
- 12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మక నిర్ణయం
- ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు కేంద్ర మంత్రి బండిసంజయ్



హైదరాబాద్,ఫిబ్రవరి 1ప్రజాక్షేత్రం:

కేంద్ర ప్రభుత్వం రైతు, పేద, మధ్యతరగతి పక్షపాత మన టానికి వార్షిక బడ్జెట్ సాక్ష్యమని, దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కేంద్ర వార్షిక మిగతా 2లో...

## వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..

# 2 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ

మెదటిపేజీ తరువాయి

ప్రాధాన్యమిచ్చారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బ్జడెట్‌లో అదనపు నిధులు కేటాయించారు. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా లక్షలన్న రోట్లు కేటాయించారు. నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారు. దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహించడంతో పాటు గోదాములు, నీటి పారుదల, రుణ సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఇ, ఎగుమతులు, పెట్టుబడులతో పాటు ఆరు రంగాల్లో సమూల మార్పులు తీసుకోస్తున్నామన్నారు. పిఎం ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం తీసుకరావడంతో పాటు 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టి పెడుతు న్నామని స్పష్టం చేశారు. బిహార్‌లో మకానా బోర్డు ఏర్పాటు చేస్తున్నామని, కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నామని, పత్తి ఉత్పాదకత పెంచేందుకు స్పెషల్ మిషన్ ఏర్పాటు చేశామని, పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ రంగానికి కొత్త జవసత్వాలు నింపడంతో పాటు ఎంఎస్ఎంఇ లకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామ న్నారు. అధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటి అని నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. సున్నా శాతం పేదరికమే మా లక్ష్యమని, వికాస్ భారత్‌లో వంద శాతం క్వాలిటీ విద్య ఉంటుందని, 2024-25లో ఎకానమీ వృద్ధి అంచనా 6.4 శాతం, 2025-26కు అంచనా 6.3-6.8 శాతానికి తీసుకెళ్తామన్నారు. సబ్ కా వికాస్‌కు వచ్చే ఐదేళ్లు సువర్ణవకాశం ఉంటుందన్నారు. మేం చేపట్టిన సంస్కరణలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశాలుగా మారాయని, ఆరు రంగాల్లో సమూల మార్పులు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం ఉంటుందని, ఇన్‌ఫ్రా, మధ్యతరగతి ప్రజల వికాసమే లక్ష్యంగా ఐదేళ్ల ప్రణాళిక ఉంటుందని, పప్పుధాన్యాల కోసం ఆరు సంవత్సరాల ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. లాజిస్టిక్ వ్యవస్థగా ఇండియన్ పోస్ట్, పోస్టల్ శాఖకు కొత్త రూపు ఇచ్చేలా ప్రణాళిక, ఈశాన్య రాష్ట్రాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ప్రోత్సాహం, నేషనల్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులు దిద్దామని, అన్ని ప్రభుత్వ స్కూల్స్ కు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందిస్తున్నామని, పదేళ్లలో ఐఐటిల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపుగా మారిందని, ఐఐటి పాట్నా విస్తరణకు నిర్ణయం తీసుకున్నామని, విద్యారంగంలో ఎఐ వినియోగం తీసుకొస్తున్నామని, ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు ఏర్పాటు చేశామని, బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఏర్పాటు చేయడంతో రూ.30 వేలతో స్ట్రీట్ వెంటర్స్‌కు క్రెడిట్ కార్డులు ఇచ్చామని, బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం రూపొందించామన్నారు. అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సంస్కరణలు అమలు చేసే రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు ఇస్తామని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ఈ క్రమంలో వివిధ శాఖలకు కేటాయింపులు ఇలావున్నాయి. రక్షణ రూ. 4,91,732 కోట్లు, గ్రామీణాభివృద్ధి రూ. 2,66,817 కోట్లు,హోం రూ. 2,33,211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగానికి రూ. 1,71,437 కోట్లు, విద్య రూ. 1,28,650 కోట్లు,ఆరోగ్య రూ. 98,311 కోట్లు, పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు, ఐటి, టెలికం రూ. 95,298 కోట్లు, విద్యుత్ రూ. 81,174 కోట్లు, వాణిజ్య, పరిశ్రమలు రూ. 65,553 కోట్లు, సామాజిక సంక్షేమం రూ. 60,052కోట్లు, వైజ్ఞానికి విభాగాలకు రూ. 55,679 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఆదాయపన్ను నుంచి 22 శాతం, కేంద్ర ఎక్సైజ్ నుంచి 5 శాతం, జీఎస్టి, ఇతర పన్నుల నుంచి 18 శాతం, కార్పొరేషన్ పన్ను ద్వారా 17 శాతం కస్టమ్స్ ద్వారా... 4 శాతం, అప్పులతో కాని క్యాపిటల్ రిసిప్ట్స్ ద్వారా 1 శాతం, పన్నేతర ఆదాయం 9 శాతం, అప్పులు, ఇతర మార్గాల ద్వారా 24 శాతం ఆదాయం సమకూరుతుందని వివరించారు. వడ్డీ చెల్లింపులకు 20 శాతం,కేంద్ర ప్రభుత్వ పథకాలకు 16 శాతం, కీలక సబ్సిడీలకు 6 శాతం,రక్షణ రంగానికి 8 శాతం, రాష్ట్రాలకు పన్నులు, డ్యూటీల ద్వారా చెల్లింపుల్లో 22 శాతం, ఫైనాన్స్ కమిషన్, ఇతర బదిలీల ద్వారా 8 శాతం, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు 8 శాతం, ఇతర ఖర్చులకు 8 శాతం, పెన్షన్స్‌లకు 4 శాతం ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. దాదాపు 140 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తును నిర్దేశిరచే ఈ కేంద్ర పద్దును ఆమె ప్రవేశపెట్టడం ఇది ఎనిమిదోసారి. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించారు. అత్యధికసార్లు బడ్జెట్లను ప్రవేశపెట్టిన రికార్డు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరిట ఉంది. ఆయన 10 పద్దులను పార్లమెంట్‌కు సమర్పించారు. ఆ తర్వాత పి.చిదంబరం, ప్రణబ్‌ముఖర్జీ వంటి వారున్నారు. నిర్మలా సీతారామన్ క్రమంగా వారి రికార్డులకు చేరువవుతున్నారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో వరుసగా అత్యధిక బ్జడెట్‌లను ప్రవేశపెట్టిన రికార్డును నిర్మలమ్మ కొనసాగిస్తున్నారు. ఎక్కువసార్లు పార్లమెంట్ లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళామంత్రి గానే కాకుండా.. అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు కూడా నిర్మలమ్మ ఖాతాలోనే ఉంది. 2020-21లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 162 నిమిషాల పాటు ప్రసంగించారామె. అయితే ఒంట్లో నలతగా ఉండడంతో మరో రెండు పేజీలు మిగిలిఉండగానే ప్రసంగాన్ని ముగించారు. దీంతో బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటివరకు సుదీర్ఘ ప్రసంగంగా కొనసాగుతోంది. అంతకంటే ముందు 2019-20 బడ్జెట్లో భాగంగా 137 నిమిషాల పాటు ఆమె చేసిన ప్రసంగం నిడివిపరంగా రెండో అతిపెద్దది. అంతకుముందు 2003-04బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జశ్వంత్‌సింగ్ 135 నిమిషాల పాటు మాట్లాడారు. 2024-25 బడ్జెట్ ప్రసంగంలో పెద్ద పద్దును 86 నిమిషాల్లో (1 గంట 26 నిమిషాలు) ప్రవేశపెట్టారు. ఆమె బడ్జెట్ ప్రసంగాల్లో అదే అతి చిన్నది. కాగా నేడు ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో 74 నిమిషాల పాటు ప్రసంగించారు.

## బిజెపితో సిఎం రేవంత్ చీకటి ఒప్పందం

మెదటిపేజీ తరువాయి

గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే ఆ 16 మంది కలిసి తెలంగాణకు తెచ్చింది అక్షరాల గుండు సున్నా అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.తెలంగాణ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన రేవంత్ రెడ్డి బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల ఇవాళ ఈ పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. వరుసగా రెండో ఏడాది తెలంగాణకు చిల్లి గవ్వ కూడా తీసుకురాలేకపోయిన బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ఎంపీలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.స్వీయ రాజకీయ అస్తిత్వమైన బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ హక్కులను, జాతి ప్రయోజనాలను కాపాడగలుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పిన మాట ఈ రోజు మరోసారి గుర్తుకు వస్తుందన్నారు. లోక్ సభలో తెలంగాణ పార్టీ అయినా బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకుంటే జరిగే నష్టం ఏమిటో ప్రజల గమనిస్తున్నారన్నారు. పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీలకు బలమున్న బిహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు దక్కిన ప్రాధాన్యం చూసి జాతీయ పార్టీలను గెలిపిస్తే తెలంగాణను నిండా ముంచారని ప్రజలకు అర్థం అయ్యిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 30 సార్లు ఢిల్లీకి పోయింది తెలంగాణకు నిధులు తెచ్చేందుకు కాదని, తెలంగాణ నుంచి ఢిల్లీకి మూటలు మోసేందుకేనని ఈ రోజు తెలిపోయిందన్నారు. కాంగ్రెస్ సీఎంగా ఉంటూ బీజేపీకి గులాంగిరీ చేస్తూన్న బడే భాయ్- చోటే భాయ్ అనుబంధంతో తెలంగాణకు నయాపైసా లాభం లేదని తేలిపోయిందన్నారు. తెలంగాణ నుంచి మరో ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు గెలిచినా.. వారితో కూడా రాష్ట్రానికి దక్కింది గుండు సున్నానే అన్నారు. కేవలం ఢిల్లీ బాసులను ప్రసన్నం చేసుకునే పని తప్ప.. ఏనాడూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించిన పాపాన పోలేదన్నారు. కేంద్ర బ్జడెట్‌కు తెలంగాణకు రావాల్సిన వాటా గురించి పోరాడిన దాఖలు లేకపోవడం వల్లనే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కేటీఆర్ మండిపడ్డారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ, కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణకు నిధులు తేస్తామంటూ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ గెలిచినా, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు ఒక్క నయా పైసా తీసుకురాలేకపోయారన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు తమ రాష్ట్రాలకు నిధుల వరద పారిస్తుంటే.. తెలంగాణ బీజేపీ ఎంపీలు, నిస్సహాయ మంత్రులు చేతకాని దద్దమ్మల్లా వ్యవహరిస్తున్నారు. తెలంగాణకు నిధులు తేలేని బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## ఇదో దివాళాకోరు బడ్జెట్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(ప్రజాక్షేత్రం):**

బుల్లెట్ గాయాలకు బ్యాండ్- ఎయిడ్ చికిత్స లాంటిదని బడ్జెట్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల గాంధీ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటివేళ దేశ ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ఒక నమూనా మార్పు అవసరం ఉంది. కానీ, ఈ విషయంలో కేందప్రభుత్వం వద్ద ఆలోచనలు కరవయ్యాయి. ఈ బడ్జెట్ బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ చికిత్స లాంటిది‘ అంటూ రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించారు. ఎన్డీయే కూటమి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌పై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈసారి కూడా పేదలు, సామాన్యులకు ఎందులోనూ ఊపశమనం కల్పించలేదన్నాయి. తమ కూటమి అధికారంలో ఉన్నందున బిహార్‌పై అధికంగా వరాలు కురిపించిందని విమర్శించాయి. ఇది కేవలం రాష్ట్రంలో ఎన్నికల సమయం సమీపిస్తున్నందున కేంద్రంలోని భాజపా పన్నుతున్న కుట్రేనంటూ ఆరోపించాయి. మరోవైపు, ఈ బ్జడెట్‌పై ప్రధాని మోదీ సహా భాజపా నేతలంతా ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇది సామాన్యుల బడ్జెట్ అంటూ ఆర్థిక మంత్రి నిర్మలమ్మను కొనియాడారు. పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బ్జడెట్-2025 పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ విమర్శిస్తూ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నదని, కానీ ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తున్నదని ఆయన మండిపడ్డారు.

## దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి

మెదటిపేజీ తరువాయి

మూడోసారి ఆధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి అని, 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్ అని అన్నారు. అన్నిరంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తున్నామని, పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని, వికసిత్ భారత్ వైపు బడ్జెట్ అడుగులు వేయిస్తుందని చెప్పారు. ఆదాయం పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడంపై మాట్లాడుతూ, ప్రజల సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించిందని అన్నారు. రూ.12 లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని, అన్ని ఆదాయ వర్గాలకు పన్నులు తగ్గించారని, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సేవింగ్స్, పెట్టుబడులు, వినియోగం పెరగడంతో పాటు శీఘ్ర వృద్ధి సాధ్యమని అన్నారు. ఇలాంటి జనతా జనార్ధన్, పీపుల్స్ బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్, ఆమె టీమ్ మొత్తానికి తాను అభినందనలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు. సహజంగా బడ్జెట్ అన్నప్పుడు ఖాజానా నింపేందుకు దృష్టి సారిస్తారని, ఈ బడ్జెట్ మాత్రం ప్రజల సేవింగ్, జేబులు నింపే బడ్జెట్ అని అన్నారు. సంస్కరణల పరంగా కీలకమైన చర్యలు ఇందులో తీసుకున్నామని అన్నారు. న్యూక్లియర్ ఇంధనరంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం చరిత్రాత్మకమని చెప్పారు. అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. షిప్ బిల్డింగ్‌కు ఇన్‌ఫ్రాస్టక్చర్ రంగంలో ప్రోత్సాహం కల్పించడం వల్ల ఆత్మనిర్భర్ భారత్ మరింత ఊపందుకోనుందని, షిప్ బిల్డింగ్ రంగంలో గరిష్ట ఉపాధి లభిస్తుందని చెప్పారు. పర్యటక రంగం అభివృద్ధికి కూడా దేశంలో ఎన్నో అవకాశాలున్నాయని, 50 టూరిస్టు స్టేషన్లలో హోటళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఇన్‌ఫ్రాస్టక్చర్ రంగంలో హోటళ్లను తీసుకురావడం వల్ల టూరిజం సెక్టార్‌కు మంచి ఊపందుకుంటుదని చెప్పారు. ఉపాధికి కూడా గణనీయంగా అవకాశాలుంటాయని మోడీ తెలిపారు.

## మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్

మెదటిపేజీ తరువాయి

ఇచ్చింది. పేదలు, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులకు ఎంతో మేలు చేసేదిగా ఉంది. రూ.12లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇచ్చి.. మోదీ సర్కార్ ఎంతో గొప్ప నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఆదాయం కోల్పోతున్నప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా వేసిన మొదటి అడుగు ఇది. కొవిడ్, ఆ తర్వాత యుద్ధాల కారణంగా చాలా దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నాయి.తెలంగాణకు ఎమిచ్చారని డిబేట్‌లలో కొందరు అంటున్నారు. కేంద్రం అమలు చేసే అన్ని పథకాల్లో తెలంగాణ కూడా భాగస్వామిగా ఉంటుంది. వచ్చే ఐదేళ్లలో ఎంఎస్ఎంఈలకు బడ్జెట్లో రూ.1.50లక్షల కోట్లు కేటాయించారు. ఇందులో తెలంగాణకు కూడా లబ్ధి చేకూరుతుంది. రాష్ట్రంలో 10లక్షలకు పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా 27 రంగాల్లో స్టార్టప్ కంపెనీలు ఉన్నాయి. వీటి కోసం రూ.10వేల కోట్లతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీని ద్వారా తెలంగాణలో ఉన్న స్టార్టప్ కంపెనీలకు లబ్ధి చేకూరుతుంది. 50 ఏళ్ల వరకు వడ్డీ రహిత రుణాలతో తెలంగాణకు కూడా లబ్ధి కలుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఏ సంస్కరణలు తీసుకొచ్చినా..

దాని లబ్ధి తెలంగాణకి, ప్రజలకు ఉంటుంది. ఇప్పటికే అమలవుతోన్న కేంద్ర ప్రభుత్వ పథకాల పరిధిని, నిధుల వాటాను కూడా బడ్జెట్లో పెంచారు. అర్బన్ స్టేట్‌గా ఉన్న తెలంగాణకు రూ.10వేల కోట్లు రాబోతున్నాయి. రాష్ట్రంలో ఉన్న 125 అర్బన్ లోకల్ బాడీస్‌కు అమృత్ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుంది. స్వనిధి పథకం కింద రాష్ట్రంలో ఉన్న స్ట్రీట్ వెండర్స్‌కు లబ్ధి చేకూరుతుంది. ఇప్పటికే ఈ పథకం కింద రాష్ట్రంలో 7.5లక్షల మంది లబ్ధి పొందారు. గిగ్ వర్కర్లకు ఐడీ కార్డులు, పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా కల్పిస్తామని బ్జడెట్‌లో కేంద్రం ప్రకటించింది. దీని ద్వారా రాష్ట్రంలో ఉన్న గిగ్ వర్కర్స్‌కు ఎంతో మేలు జరుగతుంది‘ అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు మరోసారి అన్యాయం

**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బ్జడెట్‌పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్ష నిర్వహించారు. కేంద్రం పట్టించుకోని తెలంగాణ ప్రతిపాదనలపై చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బ్జడెట్లో పెద్దపీట వేశారని.. మిగిలిన రాష్ట్రాలను బడ్జెట్లో పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి.. పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. కీలక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు నిధులు ఆశించి తెలంగాణ భంగపడింది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు నిధులు ఆశించగా నిరాశే మిగిలిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. తెలంగాణకు దక్కాల్సిన నిధులను ప్రభుత్వం ఆశించగా కేంద్ర బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం అన్నారు. గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్రం ముందు తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రతిపాదన ఉంచింది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి రానురానూ డిమాండ్ పెరుగుతుందని, గోదావరి జలాలను తరలించడంతో పాటు మూసీ నది జలాలను శుద్ధి చేస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని కేంద్రానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని కూడా కేంద్రం పట్టించుకోలేదు. రీజినల్ రింగ్‌రోడ్డుకు చేయూత, మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగినా కేంద్రం ఈ ప్రతిపాదనలను పెడ చెవిన పెట్టింది. ఏటా కేంద్రం నుంచి పన్నుల వాటాతో పాటు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌ల నిధులు రాష్ట్రాలకు అందుతాయి. కేంద్రం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి రాష్ట్రాలకిచ్చే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ నిధులు వస్తాయి. ఇవి దేశంలోని ప్రతీ రాష్ట్రానికి కేంద్రం నుంచి అందేవే. కొత్తగా తెలంగాణకంటూ కేంద్రం బడ్జెట్‌లో చేసిన మేలు ఏం లేదు. ఒక్కమాటలో చెప్పాలంటే.. తెలంగాణకు దక్కింది గుండు సున్నా అని సిఎం రేవంత్ అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరుగుతోంది. రాష్ట్ర కేంద్ర బ్జడెట్, రాష్ట్ర ప్రతిపాదనలు, తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బ్జడెట్ 2025-26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ఫైనాన్స్ డిపార్ట్ మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షించారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరిపారు. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. ఈ సమావేశం రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## తెలంగాణకు తీవ్ర అన్యాయం

**- రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్**

**శంకర్ పల్లి ఫిబ్రవరి 01(ప్రజాక్షేత్రం):**




కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి బీమ్ భరత్ ఆరోపిం చారు. ఈ సందర్భంగా ఆమె గాంధీభవన్లో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ తీవ్ర నిరాశకు గురి చేసింది. దేశంలోని చిన్న రాష్ట్రమైన తెలంగాణకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నుంచి తగినంత కేటాయింపులు రాలేదనే బాధను వ్యక్తపరచడానికి నాకు మాటలు రావడం లేదు. తెలంగాణకు ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా విస్మరించారన్నారు.

## 75 ఏళ్లలో ఏనాడూ

# ఇలాంటి బడ్జెట్ చూడలేదు

మెదటిపేజీ తరువాయి


బడ్జెట్‌పై కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్ అని చెప్పారు. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరమన్నారు. రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకమన్నారు. దీనితో తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా అవనుందని తెలిపారు. గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేని విధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది అని వెల్లడించారు. 2027 నాటికి అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా బడ్జెట్‌ను రూపకల్పన చేశారన్నారు. పత్తి, పప్పు దినుసులు పండించే రైతులకు లాభదాయకమైన బడ్జెట్ అని అన్నారు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిది అని అన్నారు. ఇది సంక్షేమ బడ్జెట్- ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ అని కొనియాడారు. ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బడ్జెట్‌పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలని హితవుపలికారు. కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలను భారీగా తగ్గబోతున్నాయని... ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు కూడా తగ్గబోతున్నాయని.. తద్వారా కాలుష్యం తగ్గే అవకాశముందన్నారు. కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించడంవల్ల ఆయా రోగాలకు చికిత్స వ్యయం చాలా వరకు తగ్గే అవకాశముందన్నారు. ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంతో పాటు వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలను బ్యాలెన్స్ చేసే బడ్జెట్ ఇది అని తెలిపారు. ఈ బడ్జెట్ రైతులకు వరమన్నారు. 7.7 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాలివ్వడమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయమని అన్నారు. తెలంగాణలోని దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా క్రెడిట్ (రుణం) లభించే అవకాశముందన్నారు. ప్రైవేట్ వ్యాపారస్తుల, దళారుల వద్ద చేయిచాపే దుస్థితి లేకుండా చేసేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారన్నారు. తక్షణమే తెలంగాణలోని రైతన్నలంతా ఈ కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలని కోరారు. వివిధ రకాల పంట ఉత్పత్తులను పెంచి రైతులను అధిక ఆదాయం తెచ్చేలా చేసేందుకు నూతనగా ‘ధన ధాన్య క్రుషి యోజన పథకం’ను ప్రవేశపెట్టడం హర్షణీయమన్నారు. పప్పు దినసుల కోసం ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో పాటు జాతీయ పత్తి కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో తెలంగాణలో పత్తి, పప్పు దినుసులు పండిస్తున్న రైతులకు అధిక ప్రయోజనాలు కలిగే అవకాశం రావడంతో పాటు గిట్టుబాటు ధర పెరిగే అవకాశముందని వెల్లడించారు. ఉపాధి అవకాశాలను పెంచి యువతను వ్యాపార, పారిశ్రామికవేత్తలను చేసేందుకు బడ్జెట్‌లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గర పరిణామమన్నారు. ఎంఎస్ఎంఈ రుణాలను రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంచడంతో పాటు స్టార్టప్‌లకు రూ.20 కోట్ల వరకు రుణాలిస్తామని బడ్జెట్‌లో పేర్కొనడం ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలగబోతోందన్నారు. విద్యుత్ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చౌక ధరకే కరెంట్‌ను అందుబాటులోకి తెచ్చే విధంగా బడ్జెట్‌ను రూపొందించడం గొప్ప విషయమన్నారు. గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉందన్నారు. పట్టణాభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న కృషిలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని కోరారు.

# స్నేహ చికెన్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైల్లో పెట్టాలి

## - బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**వనపర్తి,ఫిబ్రవరి 01 (ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నీటి దోపిడీ చేస్తున్న స్నేహ చికెన్ పరిశ్రమ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారిని జైల్లో పెట్టాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శనివారం కొత్తకోట మండలం కానాయపల్లి శంకరసముద్రం రిజర్వాయర్ దగ్గర స్నేహ చికెన్ పరిశ్రమ అక్రమంగా నీటిని తరలిస్తున్న ప్రదేశాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ స్నేహా కంపెనీ మాయాజాలం అబ్రకదబ్రా మాదిరిగా ఉందని, శంకరసముద్రం కట్ట కింద భారీ అండర్ గ్రౌండ్ ట్యాంకు నిర్మాణం ఏర్పాటు చేసుకుని, అది ఉన్నది తెలియకుండా పైన భవనం నిర్మించడం చూస్తుంటే స్నేహ కంపెనీ అక్రమాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుస్తోందన్నారు. కంపెనీ బోర్లు వేసుకోవడానికి కట్ట కింద.. తూము దగ్గరే స్థలం దొరికిందా? బోర్ల ద్వారా తరలించాలనుకుంటే తూము దగ్గరే ఎందుకు.. అడ్డాకుల మండలంలో చెరువులే లేవా? అని ప్రశ్నించారు.2023 సెప్టెంబర్ లోనే నీటి తరలింపు గడువు పూర్తయినా.. ఇంకా రోజుకు 10 లక్షల లీటర్ల చొప్పున శంకరసముద్రం నుంచి అక్రమ తరలింపు చేస్తున్నారని, అనుమతులు ఉన్న సమయంలోనూ నీటిని నిల్వ చేయడం నిబంధనలకు విరుద్ధమన్నారు. ఇప్పటికే ప్రభుత్వ భూములు ఆక్రమించడం, అధికారులు, నాయకులకు విలాసవంతమైన విందులు అందించడం, కంపెనీ ద్వారా పెద్దమొత్తంలో వాతావరణ కాలుష్యం ఏర్పడటం వంటి ఎన్నో అక్రమాలు కంపెనీ చేస్తోందని ఆ విలాసవంతమైన ప్రాంతంలో విందులకు ఆశపడి అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ లంచాలు పుచ్చుకుంటున్నారని ఆరోపించారు. ఇంత అడ్డగోలుగా





వ్యవహరిస్తున్న కంపెనీపై అధికారులు, ప్రజాప్రతినిధులు ఎందుకు చర్యలకు ఉపక్రమించడం లేదని, ఇరిగేషన్ నిబంధనల ప్రకారం ముందు తాగునీరు.. ఆ తర్వాత సాగునీరు.. తర్వాతనే కంపెనీలకు నీరివ్వాలని, కానీ రైతులకు నీరివ్వకుండా ప్రభుత్వ అనుమతులు లేకుండా కంపెనీ నీరు తరలిస్తుంటే.. అండర్ గ్రౌండ్ ట్యాంకుల్లో స్టోర్ చేసుకుంటే చర్యలేవి అని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కట్ట కింద ఇలాంటి నిర్మాణానికి ఎవరు అనుమతిచ్చారు? బఫర్ జోన్ కంపెనీకి వర్తించదా? ఒకవేళ అధికారులు కంపెనీకి సహకరించడం లేదంటే.. ఆ భవనాన్ని కూల్చి భవనం కింద ఏముందో తేల్చాలని డిమాండ్ చేశారు.రైతులు మాత్రం తమ పంటలకు నీరందక ఒక్క పంట మాత్రమే శంకరసముద్రం కింద సాగు చేస్తున్న దుస్థితి నెలకొందని, ఈ విషయం సీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు.అన్ని వర్గాల రైతులతో భూములు తీసుకుని, అందరికీ చికెన్ అమ్ముకుంటూ వేల కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న కంపెనీ యాజమాన్యం ఒకే కులం వారికి ఉద్యోగాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.అన్ని రాజకీయ పార్టీల నాయకులకు ఫ్లెక్సీలు కట్టి, వారి కార్యక్రమాలు వాట్సాప్ గ్రూపుల్లో ఫార్వర్డ్ చేస్తూ... జెండాలు మోస్తూ...నాయకులకు జిందాబాదులు కొడుతూ...ఓట్లు వేయించేది పేదవర్గాల పిల్లలేనని, కానీ స్నేహ కంపెనీలో ఉద్యోగాలు మాత్రం ఒకే కులం వారికి ఇస్తూ... పేద వర్గాల వారికి ఇవ్వకుంటే ఏ నాయకుడు కూడా మాట్లాడకపోవడం బాధాకరమన్నారు.కంపెనీ అక్రమాల మీద పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్, ఢిల్లీ జాతీయ మానవ హక్కుల కమిషన్ కు వెళ్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్,కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ గౌడ్,మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, నాయకులు రాఘవేందర్, దేవర శివ,నక్క రాములు యాదవ్,మ్యాదరి రాజు, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు భరోసా కల్పిస్తున్న సీఎం సహాయ నిధి

### - ముఖ్య మంత్రి సహాయ నిధిచెక్కులు పంపిణీ చేసిన భీమ్ భరత్



**చేవెళ్ల,ఫిబ్రవరి 01(ప్రజాక్షేత్రం):**

షాబాద్ మండలం కి సంబంధించిన ముఖ్య మంత్రి సహాయ నిధి కొరకు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆద్వర్యంలో దరఖాస్తు చేసుకో గాలబ్ధిదారులకు చెక్కులను చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి ,టీ పి సి సి కార్యదర్శి రామ్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు,చెన్నయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట రెడ్డి, సురేందర్ రెడ్డి,షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు శ్రీరామ్ రెడ్డి,అత్తర్ పాషా,రేగడి దోశ్వాడ, ఆనంద్ పాల్గొన్నారు.

## వలిగొండలో ఫిబ్రవరి 2న ఉచిత కంటి వైద్య శిబిరం




**వలిగొండ,ఫిబ్రవరి 01(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ పాఠశాలలో ఆదివారము 02.02.2025 రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత కంటి వైద్యశాల శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో కుంభం టెస్ట్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి ఫినిక్స్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి కంటి పరీక్ష చేయించుకునేవారు ఉంటే వారికి ఉచిత ఆపరేషన్ చేయబడును.ఈ కార్యక్రమాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,కూతురు శ్రీ కుంభం కీర్తి రెడ్డి,కుంభం ట్రస్ట్ చైర్మన్ నిర్వహించడం జరుగుతుంది.ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. వెల్వర్తి గ్రామంలో కరపత్రాలతో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి,యువత మండల అధ్యక్షులు మైసొల్ల ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం



**చండూరు,ఫిబ్రవరి 01(ప్రజాక్షేత్రం)**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనేఅమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలంఅన్నారు.శనివారం చండూరు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం చిట్టి మల్ల లింగయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇండ్లు భూమిలేని ప్రతి పేదవానికి,ఇండ్లు లేని వారికి ఇండ్ల స్థలాలు,ఇండ్లు నిర్మించి ఇవ్వాలనిఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామకమిటీలో అన్ని రాజకీయ పార్టీల ను అనుమతించాలని,సంక్షేమ పథకాలు,ఎంపికలో గ్రామాలలో పారదర్శకంగా అర్హులైన పేదలని గుర్తించాలని ఆయన కోరారు.అర్హులైన పేదలను గుర్తించకుండా ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ కార్యకర్తలకు ఎంపిక చేస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతూ సంపన్నులకు,బడా కార్పొరేట్లకు కొమ్ము కాస్తున్నారని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ,సిపిఎం సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, గౌసియా బేగం,వెంకటేశం,నరసింహ, ఈరటి వెంకటయ్య, అంజయ్య,బల్లెం స్వామి, ఈరగట్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బోరింగ్ రబ్బరు స్టాంప్ అనే అహంకార వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంపై దాడియే

- రాష్ట్రపతి హొదాను కించపర్చడం, గిరిజన మహిళను అవమానించడం దారుణం
- కాంగ్రెస్ వైఖరిని మహిళా సమాజం,దేశ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు
- ప్రజాస్వామ్యాన్ని అవమానించిన సోనియా గాంధీ వెంటనే క్షమాపణలు చెప్పాలి
- బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నరసింహ

**నాంపల్లి,ఫిబ్రవరి 01(ప్రజాక్షేత్రం):**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ను, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన అభివృద్ధి పనులను,కేంద్ర ప్రభుత్వ పథకాలతో దేశ ప్రజలకు జరిగిన ప్రయోజనాలను వివరించారు.అయితే కాంగ్రెస్ పార్టీ నరేంద్ర మోదీ ప్రభుత్వ విజయాలను ఓర్వలేక,కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని,దేశ ప్రజలకు జరుగుతున్న మేలును సహించలేక రాష్ట్రపతి పై



అనుచితమైన, అవమానకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నరసింహా తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ గౌరవ రాష్ట్రపతిపై బోరింగ్ అలసిపోయారు రబ్బరు స్టాంప్ అంటూ విమర్శలు చేయడం కాంగ్రెస్ పార్టీ రాజకీయ అహంకారాన్ని ప్రతిబింబిస్తోంది.మహిళా సాధికారత గురించి మాటలు వల్లెవేసే కాంగ్రెస్ నాయకులు ఒక గిరిజన మహిళా రాష్ట్రపతిని గౌరవించ లేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు.రాహుల్ గాంధీ తక్షణమే రాష్ట్రపతి ద్రౌపది ముర్మ కి క్షమాపణలు చెప్పాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోంది. లేకుంటే దేశ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నామని హెచ్చరించారు.

## మత్స్యకారులు కోట్లాది ప్రజలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు

### - గోరింకల నరసింహ

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 01 (ప్రజాక్షేత్రం):**

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండల పరిధి లోని నర్కుడ గ్రామంలో మత్స్య మహిళ సొసైటీ ఆధ్వర్యంలో మత్స్య మహిళా జాతీయ సదస్సు కరపత్రం విడుదల చేశారు.ఫిబ్రవరి 8 వ తేదిన జరిగే మత్స్య మహిళా జాతీయ సదస్సు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా మత్స్య కారులు మత్స్య కార్మిక సంఘం జాతీయ నాయకుడు లెల్లెల బాలకృష్ణ రాష్ట్ర అధ్యక్షులు గోరింకల నరసింహ ఈ కార్య క్రమంలో పాల్గొని సందర్భంగా మాట్లాడుతూ మత్స్య సంపద దేశానికి కోట్లాది రూపాయల విదేశీ మారకద్రవ్యం అందిస్తున్నది మత్స్యకారులు కోట్లాది ప్రజలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నార న్నారు.పురుషులతో సమానంగా మహిళలు పనిచేస్తున్నారని తెలిపారు.చేపల ప్రాసెసింగ్ అందిస్తున్నారు కటింగ్ శుభ్రం చేయటం కొయ్య తలలు తొలచడం హోల్సేల్ రిటైల్ చేపల వ్యాపారం ప్రధానంగా చేపలు గంపల్లో నెత్తిన మోస్తూ వీధి వీధి తిరుగుతూ, ఫుట్పాతులపై అమ్ముతూ అనేక వేధింపులకు



గురవుతూ జీవిస్తున్నారన్నారు.దేశవ్యాప్తంగా మత్స్య మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు ప్రణాళిక రూపొందించడానికి తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరంలో ఫిబ్రవరి 8న మత్స్య మహిళల జాతీయ సదస్సు ఫిబ్రవరి 9న మత్స్యకారుల జాతీయస్థాయి సమావేశం సుందర య్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా రెండు రోజులపాటు 300 మంది మత్స్యకారుల మహిళలతో జరగబోతున్న ఈ సదస్సును విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్కుడ గ్రామ మధ్య సొసైటీ కార్యదర్శి నీరటి మల్లేష్, మత్స్య మహిళా సొసైటీ రాష్ట్ర నాయకురాలు నీరటి అనురాధ,మత్స్య మహిళ సొసైటీ లా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



**నాంపల్లి,ఫిబ్రవరి 01(ప్రజాక్షేత్రం):**

పద్మశాలిసంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం లో క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమములో దేవాలయ కమిటీ చైర్మన్ కోట రఘునందన్,ప్రధాన కార్యదర్శి గుర్రం గణేష్,కర్నాటి నాగరాజు,నక్క చంద్రశేఖర్,ఉపాధ్యక్షుడు గుర్రం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు తుమ్మల నరసయ్య సేవ సమితి ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థిక సహాయం



**వలిగొండ,ఫిబ్రవరి 01 (ప్రజాక్షేత్రం):**

భువనగిరి జిల్లా వలిగొండ శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిశాల పరమేశం మరణించారు ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని తుమ్మల నరసయ్య సేవా సమితి సభ్యులు ఆద్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఖాతాదారులకు మరింత చేరువులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆన్లైన్ సేవలు

**ఏలేశ్వరం,ఫిబ్రవరి 1 (ప్రజాక్షేత్రం):**



కాకినాడ జిల్లా, ఏలే శ్వరం మండల పరిధి లోని యర్రవరం గ్రామంలో విఎం ఆర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా ఖాతాదారుల సేవా కేంద్రం సి యస్ పి రమాప్రభ ఆధ్వర్యంలో రైతులు,ఎస్బిఐ ఖాతాదారులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యల్ హెచ్ ఓ మేనేజర్లు సురేష్,ఎలీషా రాయుడులు హాజరయ్యారు.ఈ సంద ర్భంగా వారు ఖాతాదారులతో పలు అంశాలపై చర్చించారు.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ కస్టమర్లకు సేవలు మరింత సులభతరం చేసే విధంగా అడుగులు వేస్తోందని తెలిపారు 44 రకాల సేవలను ఆన్లైన్ ద్వారా ప్రతి విని యోగదారుడు ఉపయోగించుకునే విధంగా ఉందని తెలిపారు.రైతుల రుణా లతో పాటు అన్ని రకాల లోన్లు తదితర లావాదేవీ అంశాలు తెలుసు కొను టకు 1800 1234 అనే నెంబర్ ద్వారా తెలుసుకోవచ్చని ఈ సందర్భంగా ఖాతాదారులతో తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు మైరాల కనకారావు ,తోట వెంకటేశ్వరరావు,తోట దుర్గారావు,తోట గంగాధర్, బీశెట్టి ప్రసాద్, బుద్ధ లోవబాబు,రాయి బాబ్జి,చిలకమర్తి సుబ్రహ్మణ్యం,పలువురు రైతులు యస్ బి ఐ ఖాతాదారులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రం PRAJA KSHETRAM
ఆదివారం 02 ఫిబ్రవరి 2025

# ఉపాధి హామీ పథకంలో భారీ అవకతవకలు..!

- పనులకు హాజరు కాని వారి ఖాతాలోకి డబ్బులు జమ
- ఆరు రోజులు పని చేస్తే ఐదు రోజుల పేమెంట్
- మస్టరులో సంతకం లేదు కానీ అకౌంట్లో డబ్బులు జమ
- ఐదు రోజులు పని చేస్తే మాస్టర్ నుండి పేరు తొలగింపు.
- దీంతో 900 రూపాయలు నష్టపోయిన కూలి
- 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక.

**పెద్దేముల్ ఫిబ్రవరి 1(ప్రజాక్షేత్రం):**

ఉపాధి హామీ పథకం పనుల్లో భారీగా అవకతవకలు జరిగినట్లు ఆడిట్ సిబ్బంది వెల్లడించారు. శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ఆవరణంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా





వికారాబాద్ జిల్లా డీఆర్డీఓ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ క్రమంలో2023-24 ఆర్థిక సంవత్సరంలో మండల పరిధిలోని ఆయా గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ పనులను సామాజిక తనిఖీ బృందం గత నెల రోజుల నుండి అన్ని గ్రామాలను సందర్శించి పూర్తి వివరాలు సేకరించారు. అనంతరం గ్రామాల వారిగా ఉపాధి హామీ పనుల పైన గ్రామసభలు నిర్వహించారు. ఈ మేరకు గ్రామసభలలో ప్రవేశపెట్టిన పూర్తి నివేదికను శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికలో పూర్తి వివరాలు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆడిట్ సిబ్బంది మాట్లాడుతూ... దాదాపు అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులకు సంబంధించి భారీగా అవకతవకలు జరిగినట్లు సభ ముందు వెల్లడించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఆర్డిఓ మాట్లాడుతూ... ఇప్పటివరకు జరిగిన అవకతవకలకు సంబంధించి ప్రతిదీ పూర్తి విచారణ చేపట్టి సంబంధిత వ్యక్తుల పైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఒకవేళ కూలీలకు డబ్బుల పరంగా ఏదైనా అన్యాయం జరిగినట్లయితే తక్షణమే తిరిగి వారికి డబ్బులు ఇప్పించే బాధ్యతను తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

**జాబ్ కార్డు కోసం రూ.2 వేల డిమాండ్.. కారోబార్.**

ఉపాధి హామీ కూలి కోసం రైతులు దరఖాస్తు పెట్టుకుంటే, జాబ్ కార్డు కావాలి, అందుకోసం డబ్బులు ఖర్చు అవుతాయి... 2000 ఇస్తే జాబ్ కార్డు ఇస్తా అంటూ ఓ గ్రామానికి చెందిన కారోబార్ రైతు కూలీలను డిమాండ్ చేసినట్లు సామాజిక తనిఖీ బృందం వెల్లడించారు.పలు గ్రామాలలో అవినీతి..!మండల పరిధిలోని పలు గ్రామాలలో కూలీలు పనిచేసిన, పనికి తగ్గ డబ్బులు రాలేదంటూ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆరు రోజులు చేస్తే ఐదు రోజుల డబ్బులు వేశారు అంటూ రైతుల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి బి సత్యనారాయణ, ఎంపీడీవో జర్నప్ప, అంబర్స్మెంట్ రాములు, ప్రోగ్రాం మేనేజర్ అశోక్ కుమార్, సోషల్ ఆడిట్ ఎస్టిఎం జిల్లా ఇన్చార్జ్ దత్తు, ఎస్ఆర్పి రమేష్, ఏపీడి సరళ, ఏవివో భార్గవి, ఏపీవో నర్సింలు, పంచాయతీ కార్యదర్శులు, టిఏలు.. కృష్ణ, విజయ్, ఈజీఎస్ ఆపరేటర్ రవి, ఫీల్డ్ అసిస్టెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి కన్స్ట్రక్షన్స్ యజమాని విజయలక్ష్మి అరెస్ట్

- శంషాబాద్ ఎయిర్పోర్టులో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- విల్లాల పేరుతో భారీ మోసానికి తెరతీసిన నిందితురాలు



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 01, (ప్రజాక్షేత్రం):**

రూ. 300 కోట్ల మోసానికి పాల్పడి దేశం విడిచిపారి పోయేందుకు ప్రయత్నించిన శ్రీలక్ష్మి కన్స్ట్రక్షన్స్ యజమాని గుర్రం విజయలక్ష్మి (48)ని శంషాబాద్లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిజాంపేటకు చెందిన విజయలక్ష్మి శ్రీలక్ష్మి కన్స్ట్రక్షన్స్,శ్రీలక్ష్మి మాగ్స్ కన్స్ట్రక్షన్స్ అండ్ భావన జీఎల్సీ క్రిబ్స్ పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించింది. 2018లో మల్లంపేటలో 325 విల్లాల నిర్మాణం ప్రారంభించింది.వాటిలో 65 విల్లాలకు మాత్రమే అనుమతులున్నాయి. మిగిలిన వాటికి పంచాయతీ అనుమతులు చూపించి మొత్తం 260 విల్లా లు విక్రయించింది.అయితే ఈ విల్లాలు అక్రమమని ఫిర్యాదు రావడంతో విచారణ అనంతరం 2021లో 201 విల్లాలను అధికారులు సీజ్ చేశారు.అయినప్పటికీ ఆమె తన పలుకుబడిని ఉపయోగించి మళ్లీ రిజిస్ట్రేషన్ చేయించింది.26 విల్లాలు ఎఫ్టీఎల్,బఫర్జోన్ పరిధిలో ఉన్నట్టు గుర్తించిన హైడ్రా సెప్టెంబర్లో 15 విల్లాలను కూల్చేసింది.కాగా,విజయలక్ష్మిపై దుండిగల్ పోలీస్ స్టేషన్లో 7 కేసులు నమోదయ్యాయి.ఈ క్రమంలో ఆమె విదేశాలకు వెళ్లిపోయేందుకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంది. పాస్పోర్టు,వీసా తనిఖీల సమయంలో ఆమెపై లుక్ అవుట్ నోటీసులు ఉన్నట్టు గుర్తించి ఇమిగ్రేషన్ అధికారులు ఆమెను అదుపులోకి తీసుకుని దుండిగల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు.వారొచ్చి ఆమెను అదుపులోకి తీసుకుని రిమాండ్కు పంపారు.

## భీంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా పురస్తు లింబాద్రి



**భీంగల్,ఫిబ్రవరి 01(ప్రజాక్షేత్రం):**

భీంగల్ ప్రెస్ క్లబ్ ప్రింట్,మీడియా నూతన అధ్యక్షుడుగా పురస్తు లింబాద్రిని ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు గతంలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన వారు వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేయడంతో అప్పటివరకు ఉపాధ్యక్షుడిగా కొనసాగిన పురస్తు లింబాద్రికి అధ్యక్ష బాధ్యతలు అప్పజెప్పారు.ఈ సందర్భంగా అద్యక్షుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష పదవి అప్పజెప్పినందుకు అందరితో సమన్వయంగా ఉంటనని, కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జితేందర్, కోశాధికారి చంద్రం, యూనియన్ సభ్యులు బ్రహ్మం,శ్యామ్, సుధాకర్,రాజు, ప్రమోద్,నవీన్,దైడి సురేష్ ,పిట్ల బాపురావ్, ముఖీద్,రవి,దామోదర్,దుర్గాప్రసాద్,జోషి శ్రీనాథ్, పృధ్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ యువ దళం అధ్యక్షుడు తరుణ్ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ విగ్రహానికి శంకుస్థాపన



**చేవెళ్ల,ఫిబ్రవరి 01(ప్రజాక్షేత్రం):**

చేవెళ్ల మండల పరిధిలోని కమ్మెట గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ చేసిన కమ్మెట గ్రామస్తులు శంకుస్థాపన చేశారు.శివాజీ మహారాజ్ యువదలం అధ్యక్షులు తరుణ్ అద్విర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో శివాజీ యువదలం సభ్యులు కార్తీక్,పవన్,చరణ్, టిల్లు, హనుమంత్ రెడ్డి,టి రాజు కృష్ణగౌడ్ సురేందర్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 01 (ప్రజాక్షేత్రం):**

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం నాడు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న వ్యక్తి తీవ్ర గుండెపోటుకు గురై బస్సులో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.మెహదీపట్నం నుంచి శంకర్ పల్లి కి వెళ్తున్న సమయంలో నార్సింగి వద్దకు రాగానే తీవ్ర గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు ప్రయాణికులు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి జన్వడ గ్రామానికి చెందిన శెట్టి బలరాజ్గా పోలీసులు గుర్తించారు.సంఘటన స్థలానికి నార్సింగి పోలీసులు చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించారు .

## ఫీజు పోరు పై పోస్టర్ ఆవిష్కరణ



**విశాఖపట్నం,ఫిబ్రవరి 01 (ప్రజాక్షేత్రం):**

ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా విద్యార్థులకు చెల్లించవలసిన ఫీజులు కూడా ప్రభుత్వం ఇవ్వలేని దయనీయమైన స్థితిలో ఉందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్,మాజీ శాసనసభ్యులు కర్ణం ధర్మశ్రీ, అన్నపురెడ్డి అదీపురాజ్ లతో కలిసి ఈనెల 5వ తేదీన నిర్వహించే ఫీజు పోరు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఏవి నిర్వహించడం లేదని, కనీసం చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు చెల్లించవలసిన ఫీజును కూడా చెల్లించడం లేదని అందుకు రాష్ట్ర వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు పిలుపుమేరకు ఈనెల 5వ తేదీన ఫీజు పోరు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**బంటారం ఫిబ్రవరి 1(ప్రజాక్షేత్రం):**

బంటారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ బ్యుల తెలిపారు.6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు అప్లికేషన్లు స్వీకరిస్తున్నామని






పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఈనెల 6వ తేదీ నుంచి 28 వరకు దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. దరఖాస్తు కోసం బోనఫైడ్, ఆధార్ ఫోటో అవసరమని అన్నారు. కాగా ఈ ప్రవేశాలకు సంబంధించి పరీక్ష తేదీ..ఏప్రిల్ 3 నుంచి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని, అదేవిధంగా ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆమె తెలిపారు.

# బాబు నాయక్ తాండ వయా హంక్య నాయక్ తండాల రోడ్డుకి మహర్దశ

- బాబు నాయక్ తాండ, హంక్యా నాయక్ తాండ వాసులకి తీరనున్న రోడ్డు సమస్య
- 1.5 కిలోమీటర్ల మేర రోడ్డుకి భారీగా నిధుల మంజూరు
- గిరిజన తెగల ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా రూ . కోటి 70 లక్షలు

**బషీరాబాద్ ఫిబ్రవరి 1( ప్రజాక్షేత్రం)**

బషీరాబాద్ మండల పరిధిలో బాబు నాయక్ తాండ నుంచి హంక్యా నాయక్ తాండ మీదుగా, నవల్గా నుంచి నీలపల్లి వరకు వెళ్లే రోడ్డుకి అనుసంధానం అయిన ఒకటిన్నర కిలోమీటర్ల మట్టి



రోడ్డు మీదుగా తారు రోడ్డు నిర్మించుటకు ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. గిరిజన తెగల ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా కోటి 70 లక్షల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే కొంతవరకు పనులు ప్రారంభం అవ్వగా ఇప్పుడు విడుదలైన నిధులతో మిగిలిన పనులకి సాధ్యమైనంత తొందరగా టెండర్లు పూర్తి చేసి.. రోడ్డు పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో వెల్లడించారు.

# సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**నాంపల్లి,ఫిబ్రవరి 01(ప్రజాక్షేత్రం):**

నాంపల్లి మండల పరిధిలోని మాందాపురం గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలంను నల్గొండ జిల్లా డిఆర్డిఏ ఏపీడి శారద శనివారం రోజు పరిశీలన చేశారు.ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుట్టినారు. దీనిలో భాగంగా నాంపల్లి మండలంలోని మహందాపురం గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి అనుకూలంగా ఉన్న దేవాలయ భూమి రెవిన్యూ శాఖ అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని మహిళా సంఘాలకు స్వయం ఉపాదితో ఆర్థికంగా బలోపేతం చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం వ్యాపార అవకాశాలు మహిళ సంఘాలకు కల్పిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం పాండు రంగారావు,సోలార్ డిస్ట్రిక్ట్ మేనేజర్,నాంపల్లి తాసిల్దార్ దేవా



సింగ్,జి ఇందిర స్త్రీనిధి తెలంగాణ రాష్ట్రం అధ్యక్షురాలు, ఏపిఎం వినోద్ కుమార్,సీసీ సత్యనారాయణ, ప్రవీణ్,గ్రామ సమాఖ్య అధ్యక్షులు,ఎలక్ట్రిషన్ డిపార్ట్మెంట్ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన జర్నలిస్టు మహిపాల్కు సంతాపం



**భీంగల్,ఫిబ్రవరి 01(ప్రజాక్షేత్రం):**

భీంగల్ పట్టణంలోని ఎల్ జె ఫంక్షన్ హాల్లో భీంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల నిజామాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జర్నలిస్టు మహిపాల్ కు జర్నలిస్టు మిత్రులు సంతాపం తెలిపారు.మహిపాల్ ఓ టీవీ ఛానెల్ లో కెమెరామెన్గా పనిచేస్తున్నాడు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పురస్తు లింబాద్రి,ప్రధాన కార్యదర్శి జితేందర్,కోశాధికారి చంద్రం,యూనియన్ సభ్యులు శ్యామ్,బ్రహ్మం, సుధాకర్,రాజు, ప్రమోద్,నవీన్,దైడి సురేష్ ,బాపురావు,జోషి శ్రీనాథ్, శ్రీకాంత్, ముఖీద్,రవి,దామోదర్,దుర్గ ప్రసాద్,శ్రీకాంత్, పృధ్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి కోసం తంటాలు..!

- నీళ్లు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.. గ్రామ ప్రజలు

**బంట్వారం ఫిబ్రవరి 1( ప్రజాక్షేత్రం)**




బంట్వారం మండల కేంద్రం లోని పలు గ్రామాల్లో మిషన్ భగీరథ తాగునీరు రాక, తాగు నీటి కోసం నాన్న తంటాలు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. బంట్వారం మండల కేంద్రంలో తాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానిక మహిళలు మండిపడుతున్నారు. వారం రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు సరిగ్గా రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని వాపోతు న్నారు.తక్షణమే చర్యలు తీసుకొని సంబంధిత శాఖ అధికారులు తాగునీటి కష్టాలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ట్విట్టర్‌కు టిక్‌టాక్‌కు తేడా తెలియని రేవంత్

- అచ్చోసిన ఆంబోతులా ఊరేగేవాడు మన సిఎం
- రేవంత్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి వేముల



**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

రాష్ట్రంలో ట్విట్టర్‌కు టిక్‌టాక్‌కు తేడా తెలియని వాడు, పాలన చెయ్యమంటే ఫాల్తూ మాటలు, పాగల్ మాటలు మాట్లాడుతూ, అచ్చోసిన ఆంబోతులా ఊరేగేవాడు ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ప్రజల దురదృష్టమని బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవనలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారిక ట్విట్టర్ హ్యాండిల్‌లో పోస్ట్ పెట్టి తెలంగాణ ప్రజల చేత తన్నించుకొన్నడని, మీరు పెట్టిన సర్వేలోనే ఓట్లు పడేసరికి రేవంత్ రెడ్డి మైండ్ బ్లాక్ అయ్యిందన్నారు. నిన్న షాద్ నగర్ మీటింగ్‌లో ఫ్రస్టేషన్ తో ఊగి పోతూ ఎప్పటిలాగే ఆ కంపునోరుతో అవే అబద్దాలు అవే సంస్కారం లేని మాటలు అదే బూతులు మాట్లాడిండని ఆయన మండిపడ్డారు. అందుకే నిన్న ప్రజలు ఏనుముల రేవంత్ రెడ్డి గా కాకుండా బూతుల రేవంత్ రెడ్డి అంటున్నారని ఆయన విమర్శించారు. నేను మాట తప్పే, మడమ తిప్పే రకం కాదు అన్నవు రేవంత్ రెడ్డి? మరి రుణమాఫీ నేను రాగానే డిసెంబర్ 9 నాడే చేస్తా అన్నదేవడు ? తర్వాత తెలంగాణ లో ఉన్న దేవుళ్ళందరి మీద ఒట్టు పెట్టి ఆగస్టు 15 లోపు చేస్తా అన్నదెవరు? తర్వాత మళ్ళీ దసరా లోపు అన్నదెవరు? రేవంత్ రెడ్డి పూర్తీ అయ్యిందా? రుణమాఫీ నేటికి 4 విడుతలుగా వేసినా కూడా మీ లెక్కల ప్రకారం ఇంకా 20 లక్షల మందికి రుణమాఫీ కాలేదు. మా లెక్కల ప్రకారం ఇంకా 30 లక్షల మందికి కాలేదు. ఇది మాట తప్పుడు కాదా ? అని రేవంత్ రెడ్డి ని ప్రశ్నించారు ప్రశాంత్ రెడ్డి. అందుకే నిన్ను ప్రజలు ఏనుముల రేవంత్ రెడ్డి కాదు కోతల రేవంత్ రెడ్డి అంటున్నారని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.అంతేకాకుండా..'నీ నోటితోనే అన్నవు కేసీఆర్ రెండు పర్యాయాలు కలిపి 29000 కోట్ల రుణ మాఫీ చేసిండు అని మీరే ఒప్పుకున్నారు.. మేము 21000 కోట్లు చేసినం అని కూడా మీరే చెప్పుకున్నరు. మీకంటే కేసీఆర్ 8000 కోట్లు ఎక్కువ చేసినట్టే కదా అని అన్నారు. అదీ మేము డబ్బులు రెడీ చేసి 2 రోజుల్లో ఇస్తామని మా హరీష్ రావు పాలకుర్తి సభలో చెప్పగానే ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసి మేమివ్వబోయే రైతు బంధును ఆపి నువ్వు రాగానే అవే డబ్బులతో పాత 10,000 ఇచ్చి చేతులు దులుపుకున్నదెవరు? తర్వాత వానాకాలం పంటకు ఎగ్గొట్టి, తర్వాత యాసంగి పంటకు సంక్రాంతి కి ఇస్తానన్నదెవరు ?ఇచ్చినావ రేవంత్ రెడ్డి ? తర్వాత మాట మార్చి జనవరి 26 న టిక్.టిక్ అన్నదెవరు వినిపించిందా టిక్ టిక్ ? ఇప్పుడు మళ్లీ 31 అంటున్నదెవరు..ఇది మాట తప్పుడు కాదా అని వేముల ప్రశాంత్ రెడ్డి విరుచుకుపడ్డారు.

## సర్వేల్ శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవ జాతర సందర్భంగా ఎమ్మెల్యేకి ఆహ్వానం పత్రిక





**నారాయణపురం,ఫిబ్రవరి 01(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపురం మండల పరిధిలోని సర్వేలు గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల 7,8,9,10 తేది ల (జాతర)సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఆహ్వానం పత్రికను అందచేయడం జరిగింది.ఈ కార్య క్రమంలో శ్రీ రామలింగేశ్వర స్వామి గుడి చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి,మాజీ దేవాలయ చైర్మన్ ఎల్లంకి చంద్రయ్య గౌడ్,మాజీ జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్,సింగిల్ విండింగ్లో డైరెక్టర్ పగిళ్ల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ షబ్బీర్, ఉపాధ్యక్షులు సుక్క స్వామి,మాజీ సర్పంచ్ మానుపాటి సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయ కులు వెనుముల శంకర్ రెడ్డి, యువత యువ నాయకుడు చిలకరాజు రాజు,వీరమల్ల వినోద్ కుమార్,సుర్వి గోపినాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చలమల్ల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు



**చౌటుప్పల్,ఫిబ్రవరి 01(ప్రజాక్షేత్రం):**

చౌటుప్పల్ మండలం దామెరా పరిధిలోని క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చలమల్ల కృష్ణా రెడ్డి గారి జన్మదిన వేడుకలను అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు.చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రం వలిగొండ రోడ్డులో ఉన్న అమ్మనాన్న అనాథ ఆశ్రమంలోని అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చలమల్ల కృష్ణారెడ్డి అభిమానుల ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.అనంతరం క్యాంప్ కార్యాలయంలో చలమల్ల కృష్ణారెడ్డి కేక్ కటింగ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభిమానుల అండదండదులో కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకువెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు,యువకులకు తదితరులు పాల్గొన్నారు.

## రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపుని టిఆర్టిఎఫ్ ఆహ్వానిస్తుంది

- జామ కుషాల్ ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి జిల్లా శాఖ



**శంకర్ పల్లి ఫిబ్రవరి 01(ప్రజాక్షేత్రం)**

:కేంద్ర ప్రభుత్వం 2025-26 బడ్జెట్ లో రూ. 12 లక్షల వరకు టాక్స్ మినహాయింపులు ప్రతిపాదించడాన్ని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ టిఆర్టిఎఫ్ రంగారెడ్డి జిల్లా శాఖ ఆహ్వానిస్తుంది. అయితే, పాత రెజ్యూమ్ లో ఏలాంటి పెంపుదల లేకపోవడం సరికాదని పేర్కొంది.పాత రెజ్యూమ్ లో ఏలాంటి మార్పులు లేకపోవడం వల్ల గృహ నిర్మాణ రంగం, హెల్త్ ఇన్సూరెన్స్, జిపిఎఫ్ లో పొదుపు, ఉన్నత విద్యా రుణాలను నిరుత్సాహపరిచేరకంగా ఉందని పేర్కొంది. పైరంగాలకు ప్రోత్సాహం ఉపసంహరణ, దేశ ఆర్థిక అభివృద్ధికి అవరోధమని అధ్యక్షులు కొమ్ము లోకేశ్వర్ పేర్కొన్నారు. రూ. 12 లక్షల ఆదాయం పైన వారికి రూ. 4 లక్షల నుండే తిరిగి పన్నును ప్రభుత్వం రాబడుతుందని ఇది కనీసం రూ.5 లక్షలకు పెంచాలని, స్టాండర్డ్ డిడక్షన్ రూ.2 లక్షలకు పెంచాలని టిఆర్టిఎఫ్ గట్టిగా డిమాండ్ చేసిందని తెలిపారు. ఇది కేవలం పాత రేజ్యూమ్ నుండి కొత్త రెజ్యూమ్ కు మార్చే ఎత్తుగడలో భాగమే నేటి టాక్స్ విధానమని టిఆర్టిఎఫ్ జామ కుషాల్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం, గౌరవ కేంద్ర ఆర్థిక శాఖ మాత్యులు, గృహ నిర్మాణ రంగం, మరియు ఆరోగ్య సంరక్షణ మరియు ఉద్యోగుల పొదుపుకు సంబంధించి దేశ ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ ప్రతిపాదనల్లో ఈ సహేతుకమైన సవరణలు చేసి చట్టం చేయాలని చేయాలని టి ఆర్ టి ఎఫ్ కోరింది.

## ఫిబ్రవరి 7న జరగబోయే లక్ష డబ్బులు వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

- ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ వెల్లడి.
- పెద్దేముల్ మండలంలోని జూనియర్ కళాశాలలో వేల గొంతుల, లక్ష డప్పుల కార్యక్రమం.



**పెద్దేముల్ ఫిబ్రవరి 1(ప్రజాక్షేత్రం):**

ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగ రంలో నిర్వహించబోయే లక్ష డబ్బులు వేల గొంతుక అనే కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని వికారాబాద్ జిల్లా ఎంఎ స్ఎఫ కన్వీనర్ శివాజీ రావణ్ పేర్కొన్నారు. శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో కార్యక్రమానికి సంబంధించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు వురు మాట్లాడుతూ... సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం నిరంత రం పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వెల్లడించారు. అదేవిధంగా ఈ మహ ప్రదర్శన విజయవంతానికి మాదిగ విద్యార్థులు అందరు కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ మండల నాయకుడు బాల్ రాజ్ మాదిగ మాట్లాడుతూ..ఫిబ్రవరి 7న లక్ష డబ్బులు వెయ్యి గొంతులు మహ ప్రదర్శనను విజయవంతం చేద్దాం అని యువకులకు సూచించారు. కాగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనే లక్ష్యంగా ప్రారంభించిన దండోరా ఉద్యమం సబ్బండ వర్ణాలకు అండై నిలిచింది అని అభివర్ణించారు.

**దండోరా ఉద్యమం మాదిగ మరియు ఉప కులాలకు కొండత అండ...**

లినూతన తరానికి దండోరా ఉద్యమ ఆవశ్యకతను పోరాట పటిమనీ సమాజానికి దండోరా అందించిన విజయాలను చేసిన సేవని తెలిపి ఉద్యమంలో పాలి భాగస్తులను చేయడం తప్పనిసరి... అందులో భాగంగానే భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ల పైన రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు అనంతరం తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఎమ్మెస్ ఎఫ్ కన్వీనర్ శివాజీ రావణ్, మండల యువ నాయకుడు బాలరాజ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ

- ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తాం
- గాంధీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ కోడి శ్రీనివాసులు



**చండూరు,ఫిబ్రవరి 01(ప్రజాక్షేత్రం):**

ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు 2024 వ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం శనివారం నాడు స్థానిక గాంధీజీ విద్యా సంస్థల యందు పద్నాలుగవ నెల నిత్యావసర సరుకులను పంపి ణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మ న్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ నిరుపేదలు చాలా మంది మా ఫౌండేషన్ వద్దకు వచ్చి మాకు కూడా నిత్యావసర సరుకులు ఇవ్వాలని కోరుతున్నారని, వారి కోరిక మేరకు వచ్చే నెల నుండి పదిమంది నిరుపేదలను పెంచి మొత్తం 32 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులను అందిస్తామని తెలిపారు. దీనికోసం చండూరు మున్సిపాలిటీలో ఉన్న 50 సంవత్సరాలు పైబడి, కుమారులు,కూతుళ్లు లేకుండా ఉన్నటువంటి నిరుపేద లు గాంధీజీ విద్యాసంస్థల వద్దకు వచ్చి దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు.మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని,నిత్యావసర సరుకులు అందుకుంటున్న పేదలు మీరిచ్చే సరుకులు నెల రోజులు సరిపోతున్నాయని, ఆ సరుకుల తో వంటలు చేసుకుని తింటూ,ఆరోగ్యంగా జీవిస్తున్నామని ఆనందభాష్పాలతో తెలియ జేస్తున్నారని, నిరుపేదల కండ్లల్లో ఆనందాన్ని చూడడమే గాంధీజీ ఫౌండే షన్ లక్ష్యమని అన్నారు .గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని,ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారుఈ కార్యక్రమం లో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక,బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి,బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి ఎస్సీ బాలికల వసతి గృహంలో వాటర్ ప్లాంట్ ను బాగు చేయించండి

- వసతిగృహ సంక్షేమ అధికారి పి జయప్రద




**శంకర్ పల్లి ఫిబ్రవరి 01(ప్రజాక్షేత్రం):**

శంకర్ పల్లి మండల కేంద్రంలోని దళిత అభివృద్ధి శాఖ బాలికల వసతి గృహంలో మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థినిలు ఉంటారు. ప్రస్తుతం 113 మంది విద్యార్థినిలకు గాను 98 మంది విద్యార్థినులు వసతి గృహంలో ఉంటారు. వసతి గృహంలో ఉన్న వాటర్ ప్లాంట్ కొన్ని నెలల నుండి పని చేయడం లేదు. వాటర్ ప్లాంట్ ను రిపేర్ చేయించండని వసతి గృహ సంక్షేమ అధికారి పి జయప్రద అధికారులను, ప్రజా ప్రతినిధులను, దాతలను కోరారు. మిషన్ భగీరథ నీటిని విద్యార్థులకు అందిస్తున్నామని ఆమె తెలిపారు. ఒక్కోసారి బబుల్స్ ద్వారా మంచి నీటిని తెప్పించి విద్యార్థులకు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు.

## పేద ప్రజలను బిజెపిమోసం చేస్తుంది


- ఎన్ ఎస్ యు ఐ నాయకులు దేవరాల రాకేష్ యాదవ్



**మొయినాబాద్ ఫిబ్రవరి 01(ప్రజాక్షేత్రం) :**

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేస్తుందని ఎన్ఎస్వి నాయకులు విమర్శించారు. శనివారం నాడు మొయినాబాద్ మండలం లోని జేబీఐటి కళాశాల వద్ద కేంద్ర ఫైనాన్స్ మినిస్టర్ నిర్మల సీతారామన్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ నాయకులు దేవరాల రాకేష్ యాదవ్ మాట్లాడుతూ ఇన్కమ్ టాక్స్ అని అనేకసార్లు అంటున్నారు గానీ ఇన్కమ్ గ్రోత్ గురించి ఒక్కసారి కూడా ఆలోచన చేయలేదు. ఉదాని పేరుతో 120 డెస్టినేషన్లు ప్రారంభిస్తా అని చెప్పారు కానీ ప్రారంభించలేదు ఈరోజు హైదరాబాద్ నుంచి ప్రయాగ్రాట్ వెళ్లాలంటే లైట్ చార్జీలు 5000 నుంచి 6000 గతంలో ఉన్నది కానీ ఈ కుంభమేళా మొదలైన ఖండించి 20 నుంచి 25 వేల వరకు అంటే నాలుగు నుంచి ఐదు శాతం పెరిగినప్పటికీ ఇంతవరకు దానిపైన భారతీయ జనతా పార్టీ ఎందుకు నోరు మెదపడం లేదు అంటే దీన్నిబట్టి హిందువులకు సంబంధించినటువంటి కార్యక్రమాలపై కూడా భారతీయ జనతా పార్టీ వ్యాపారాలు చేస్తున్నాయి. ఇన్ని సంవత్సరాలుగా ఎప్పుడు లేని ప్రేమ ఈరోజు బీహార్ పైన కొత్తగా సవతి తల్లి ప్రేమ బిజెపికి గుర్తు వచ్చింది అంటే ఈ సంవత్సరము బీహార్లో ఎన్నికలు ఉన్నాయి కాబట్టి ఆ రాష్ట్రానికి మక్కాన్ బోర్డ్, ఫీల్డ్ ఏర్పోర్ట్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇన్స్టిట్యూట్ ఈ సంవత్సరము వాళ్లకి కేటాయించింది. మీరు ఎన్ని చేసినా కూడా బీహార్ లో ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండాని భారతీయ జనతా పార్టీ మోసాలు ప్రజలన్నీ గమనిస్తున్నారు మీకు తగిన గుణపాఠం చెప్తారు అని చెప్పి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఐ నాయకులు రమేష్,వైనాల రుద్ర మహంతి,ప్రణీష్,చందు, హనుమంతు మరియు ఇతర ఎన్ఎస్పి నాయకులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ మండలంలోని పీజీఆర్ కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ మరియు చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పమేన భీమ్ భరత్



**మొయినాబాద్,ఫిబ్రవరి 01 (ప్రజాక్షేత్రం):**

మండలంలోని చిన్నమంగళరం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులగూర్ల గోపాల్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన పీజీఆర్ కన్వెన్షన్ హాల్ ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసన సభ పతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మరియు చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ ప్రారంభించారు.చేవెళ్ల నియోజక వర్గం ప్రజా ప్రతినిధులు,మొయినాబాద్ మండల అధ్యక్షులు తమ్మలి మాణయ్య మండల సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు ఇతర గ్రామాలనుండి బంధు మిత్రులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




ప్రజాక్షేత్రం

# పేద ప్రజలను మోసం చేస్తున్న మోడీ ప్రభుత్వం

## - ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర నాయకులు దేవరాల రాకేష్ యాదవ్



**మొయినాబాద్ ఫిబ్రవరి 01(ప్రజాక్షేత్రం):**

మొయినాబాద్ మండలంలోని జేబీఐటి కళాశాల వద్ద కేంద్ర కేంద్ర ఆర్థిక శాఖమంత్రి నిర్మల సీతారామన్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్.ఎస్.యు.ఐ నాయకులు దేవరాల రాకేష్ యాదవ్ మాట్లాడుతూ ఇన్కమ్ టాక్స్ అని అనేకసార్లు అంటున్నారు గానీ ఇన్కమ్ గ్రోత్ గురించి ఒక్కసారి కూడా ఆలోచన చేయడం లేదని కేంద్ర ప్రభుత్వం పైన విమర్శలు చేసారు. ఉదాని పేరుతో 120 డెస్టినేషన్లు ప్రారంభిస్తాం అని హామీ ఇచ్చారు కానీ ప్రారంభించలేదు. ఒక్కపుడు హైదరాబాద్ నుంచి ప్రయాగ్రాజ్ వెళ్లాలంటే విమానం చార్జీలు 5000 నుంచి 6000 గతంలో ఉన్నది, కానీ ఈ కుంభమేళా మొదలైన రోజు నుండి 20 వేల నుంచి 25 వేల వరకు అంటే నాలుగు నుంచి ఐదు శాతం పెరిగినప్పటికీ ఇంతవరకు దానిపైన భారతీయ జనతా పార్టీ ఎందుకు నోరు మెదపడం లేదు అంటే దీన్నిబట్టి హిందువులకు సంబంధించినటువంటి కార్యక్రమాలపై కూడా భారతీయ జనతా పార్టీ వ్యాపారాలు చేస్తున్నాయి అని స్పష్టంగా అర్థం అవుతుంది అని అన్నారు. ఇన్ని సంవత్సరాలుగా ఎప్పుడు లేని ప్రేమ ఇప్పుడు బీహార్ పైన కొత్తగా సవతి తల్లి ప్రేమ బిజెపికి గుర్తు వచ్చింది అంటే ఈ సంవత్సరము బీహార్లో ఎన్నికలు ఉన్నాయి కాబట్టి ఆ రాష్ట్రానికి మక్కాన్ బోర్డ్, ఫీల్డ్ ఏర్పోర్ట్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇన్స్టిట్యూట్ ఈ సంవత్సరము వాళ్లకి కేటాయించింది. మీరు ఎన్ని చేసినా కూడా బీహార్ లో ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండాననే అని భారతీయ జనతా పార్టీ మోసాలు ప్రజలన్నీ గమనిస్తున్నారు మీకు తగిన గుణపాఠం చెప్తారు అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఐ నాయకులు రమేష్, వైనాల రుద్ర మహంతి, ప్రణీష్, చందు, హనుమంతు మరియు ఎన్.ఎస్.యు.ఐ నాయకులు పాల్గొన్నారు.

# చెత్త చెదారం తొలగింపు

## - హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు

**ప్రజాక్షేత్రం ఎఫెక్ట్**

గురువారం ప్రజాక్షేత్రం దినపత్రికలో "చెత్తా చెదారంతో సైడ్డ్రైన్" శీర్షికతో ప్రచురించిన కథనానికి అధి కారుల స్పందించారు. సైడ్డ్రైన్లో ఉన్న చెత్త చెదారాన్ని పంచాయతీ కార్మికుల చేతతొలగించి, నీరు సాఫీ గా వెళ్లేలా శుద్ధి చేశారు. దీంతోకాలనీవాసులు హర్షంవ్యక్తం చేశారు.

**బంటారం జనవరి 31(ప్రజాక్షేత్రం):**


ప్రజాక్షేత్రం
31 Jan 2025 - Page 4

చెత్త చదారంతో సైడ్ డ్రైన్..!

- దోమల బారిన పడుతున్నామంటూ కాలనీవాసులు.
- రోడ్లపైకి మురుగునీరు

బంటారం జనవరి 30(ప్రజాక్షేత్రం):

బంట్వారం మండల కేంద్రంలో మురుగు కాల్వ చెత్త చెదారంతో నిండిపోయింది. దీంతో మురుగునీరు సాఫీగా వెళ్లలేక రోడ్లపైకి మీరు మొత్తం ప్రవహిస్తున్నాయి. దీంతో కాలనిలో మొత్తం దుర్వాసనను వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మురుగు నీరు సైడ్ డ్రైన్ లో ఒకే చోట ఉండటంతో ఇళ్లలోకి దోమలు వస్తున్నాయని మొరపెట్టుకుంటున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి ఈ మురుగు కాల్వలో నీరు నిలవకుండా సాఫీగా వెళ్లేందుకు తగు చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# ఫిబ్రవరి 7న లక్షల డప్పుల మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన ర్యాలీకి సంబంధించిన గోడపత్రిక విడుదల

## - మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ



**వికారాబాద్ ఫిబ్రవరి 01 (ప్రజాక్షేత్రం):**

ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా స్థాయి మరియు మండల ఇన్చార్జులు ఆధ్వర్యంలో స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ కూడలి వద్ద వేలవంతుల లక్ష డప్పుల కార్యక్రమ వాల్ పోస్టర్ను విడుదల చేస్తూ పి ఆనంద్ మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్లో జరగబోయే వేల గొంతులు లక్షల డప్పుల సాంస్కృతిక మహా ప్రదర్శన ర్యాలీని విజవంతం చేసుకోవడానికి వికారాబాద్ జిల్లాలోని ప్రతి గ్రామం నుండి మాదిగలు డప్పు సంకనేసుకుని హైదరాబాద్కు రావాల్సిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కొందపల్లి రమేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ప్రకాష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, న్యాయవాది నరసింహులు, మండల ఇన్చార్జులు భరత్ జగన్ శ్రీనివాస్ బందయ్య విజయ్ రాజు రమేష్ ప్రకాష్ నర్సింలు విద్యార్థి నాయకులు మధు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న లక్షల డప్పులు వేల గొంతుల వాల్ పోస్టర్స్ విడుదల

**షాబాద్ ఫిబ్రవరి 01(ప్రజాక్షేత్రం):**




షాబాద్ మండలం ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సమావేశంకు ముఖ్య అతిథులుగా జాతీయ ఉపాధ్యక్షులు మాదిలేటి మాదిగ , రాష్ట్ర ఉపాధ్యక్షులు నియోజకవర్గం ఇంచార్జి క్యాసారం శంకర్ రావు మాదిగ మాట్లాడుతూ వేయి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవడానికి మండలంలోని అన్ని గ్రామాలకు చైతన్యపరచుకొని డప్పులతో సహా వెళ్లాలని మండల సమావేశం ఏర్పాటు చేసుకొని తగు సూచనలు సలహాలు ప్రతి గ్రామాన్ని ఇవ్వాలని నిర్ణయించుకోవడం జరిగింది మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాలు కుల సంఘాలు పాల్గొని ఫిబ్రవరి 5న మండల హెడ్ క్వార్టర్ నుండి భారీ ర్యాలీగా స్టార్ట్ అయ్యి సీతారాంపురం గ్రామం అంబేద్కర్ బొమ్మకు నివాళులర్పిస్తూ నాగర్ గూడ అంబేద్కర్ జగ్జీవన్ విగ్రహాల వద్ద ర్యాలీని తీసుకొచ్చి అక్కడ సభను ఏర్పాటు చేసుకోవాలి ఫిబ్రవరి 7న వేయి గొంతులు లక్షల కార్యక్రమానికి వెళ్లడా నికి తగు సలహాలు సూచనలు వర్క్ డివిజన్ చేసుకొని ముందుకు సాగాలని నిర్ణయించుకోవడం జరిగింది అనంతరం వాల్ పోస్టర్స్ మరియు కరపత్రాలు రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముక్కు విశ్వం మాదిగ,రాష్ట్ర నాయకులు దోసడ.నర్సింహ మాదిగ, జోగు అశోక్, రామకృష్ణ,శ్రీశైలం, వెంకట్, టీ.రామచందర్, మల్కి ప్రవీణ్, దర్శన్,కృష్ణ,సతీష్, హెచ్ రాములు .జి కృష్ణ. ఎం కృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు కారం'పై అసంతృప్తి లేదు..!



ఇచ్చుట వాహనములు నిలుపరాదు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి ఈ ఏడాది ఆరంభంలో మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబోలో వచ్చిన గుంటూరు కారం సినిమాతో వచ్చింది. ఆ సినిమాలో హీరోయిన్గా శ్రీలీల నటించగా మీనాక్షి చౌదరి ఒక చిన్న పాత్రలో నటించింది. కథలో అసలు ప్రాముఖ్యత లేని పాత్ర ఇచ్చి మీనాక్షికి త్రివిక్రమ్ అన్యాయం చేశారు అంటూ కొందరు కామెంట్స్ చేశారు. ఇలాంటి ఆఫర్ ఇవ్వకున్నా బాగుండేది అంటూ కొందరు ఆ సమయంలో మీనాక్షి పట్ల సానుభూతి వ్యక్తం చేస్తూ ఆమెకు మద్దతుగా నిలవడం జరిగింది. గుంటూరు కారం సినిమా ఆమెకి పెద్దగా పేరు తెచ్చింది లేదు. అయినా కెరీర్ పరంగా ఆమెకు వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. ఇదే ఏడాదిలో ఆమె నటించిన సూపర్ స్టార్ విజయ్ తో నటించిన ది గోట్ సినిమా విడుదల అయింది. ఆ సినిమాకి మంచి మార్కులు పడ్డాయి. తాజాగా లక్కీ భాస్కర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయింది. భారీ అంచనాల నడుమ రూపొందిన లక్కీ భాస్కర్ సినిమాలో దుల్కర్ సల్మాన్ కి జోడీగా మీనాక్షి చౌదరి నటించింది. సినిమా ప్రమోషన్లో భాగంగా ఇటీవల మీడియా ముందుకు వచ్చిన మీనాక్షి చౌదరి పలు విషయాల గురించి మాట్లాడింది. మహేష్ బాబు గుంటూరు కారం సినిమాలో నటించే అవకాశం వచ్చినప్పటికీ, చాలా చిన్న పాత్ర అవ్వడంతో పాటు ప్రాధాన్యత లేకపోవడం నిరాశను కలిగించిందా అంటూ ప్రశ్నించిన సమయంలో ఆమె స్పందిస్తూ... గుంటూరు కారంలో నటించడం మంచి అనుభవంగా మిగిలింది. ఆ సినిమా పాత్ర విషయంలో నాకు ఎలాంటి అసంతృప్తి లేదని క్లారిటీ ఇచ్చింది. త్రివిక్రమ్ గారి దర్శకత్వంలో మహేష్ బాబు గారితో కలిసి నటించే అవకాశం రావడం గొప్ప విషయం అన్నట్లుగా మీనాక్షి చౌదరి అభిప్రాయం వ్యక్తం చేసింది. మొత్తానికి గుంటూరు కారం సినిమా విషయంలో ఎలాంటి బాధ, అసంతృప్తి లేదని మీనాక్షి క్లారిటీ ఇచ్చింది. ప్రస్తుతం ఈ అమ్మడు పలు సినిమాల్లో నటిస్తోంది. ఈ ఏడాది ఇప్పటికే ఈమె నుంచి వరుసగా సినిమాలు వచ్చాయి, వస్తూనే ఉన్నాయి. ఈ వారంలో దుల్కర్ సల్మాన్ తో కలిసి నటించిన లక్కీ భాస్కర్ విడుదల కాబోతుండగా, త్వరలోనే ఈమె విశ్వక్ సేన్ తో కలిసి నటించిన మెకానిక్ రాకీ సినిమాతో రాబోతుంది. ఆ సినిమాపై కూడా అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే విడుదల అవ్వాల్సి ఉన్నా కొన్ని కారణాల వల్ల సినిమా ఆలస్యం అవుతూ వస్తోంది. ముందు ముందు ఈ అమ్మడు టాలీవుడ్ స్టార్ హీరోల సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. మహేష్ బాబుతో మరో సినిమాలో ఈమె నటించాలని, ఆ సినిమాలో మెయిన్ హీరోయిన్గా నటించాలని అంతా కోరుకుంటున్నారు.

# టైటిల్ స్పెల్లింగ్ వెనుక రీజన్ ఏంటి?



మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్.. ప్రస్తుతం తెలుగులో లక్కీ భాస్కర్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. హను రాఘవపూడి దర్శకత్వం వహించిన సీతారామం మూవీతో టాలీవుడ్ లో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఆయన.. ఇప్పుడు లక్కీ భాస్కర్ తో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు అక్టోబర్ 31వ తేదీన రానుంది. ఇప్పటికే సినిమాపై మంచి అంచనాలు ఉండగా.. వాటిని రీసెంట్ గా మేకర్స్ విడుదల చేసిన ట్రైలర్ పెంచేసింది. మూవీ అంతా డబ్బు చుట్టూ తిరుగుతుందని క్లారిటీ వచ్చింది. ఓ బ్యాంకు ఉద్యోగి ధనవంతుడిగా ఎలా మారాడన్న కాన్సెప్ట్ తో సినిమా రూపొందినట్లు అర్థమవుతోంది. ముంబైలోని బ్యాంకులో పనిచేసే ఉద్యోగి భాస్కర్ రోల్ లో దుల్కర్ సల్మాన్, ఆయన భార్యగా మీనాక్షీ చౌదరి నటిస్తున్నారు. అయితే మూవీ టైటిల్ లక్కీ భాస్కర్ ను మేకర్స్ ఇంగ్లీష్లో లక్కీ భాస్కర్ బదులు లక్కీ భాస్కర్ అని వేస్తున్నారు. అందుకు కారణమేంటో మేకర్స్ రివీల్ చేయకపోయినా.. పలు వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సాధారణంగా లక్కీ భాస్కర్ అనేది ఆంగ్లంలో అనుచిత పదమన్న విషయం తెలిసిందే. కొన్నిసార్లు సామర్థ్యం మించి ఎవరైనా ఏమైనా సాధిస్తే ఆ వర్డ్ నే ఉపయోగిస్తారు. ఇప్పుడు ఆ సెంటిమెంట్ ను పరిగణనలోకి తీసుకుని లక్కీ భాస్కర్ మొదటి మూడు అక్షరాలను తీసుకుని లక్కీ భాస్కర్ అని పెట్టారని నెటిజన్లు చెబుతున్నారు. అదే సమయంలో తమిళంలో లక్కీ భాస్కర్ లేదా లక్కీ భాస్కర్ అని పలుకుతారు. నెష్ట్రని ఎప్పుడూ ఉపయోగించరు. దానిని కూడా దృష్టిలో మేకర్స్ పెట్టుకున్నారని అంటున్నారు. ఇక నార్త్ ఇండియాతో పాటు తెలుగులో భాస్కర్ అని రాస్తారు. అంటే మొత్తం 7 అక్షరాలు ఉపయోగిస్తారు. దీంతో ఇప్పుడు మేకర్స్ మొదటి మూడు అక్షరాలను భాస్కర్లో తీసుకుని.. మొత్తం లెటర్ కౌంటర్ సరిపోయేలా భాస్కర్ అని మేకర్స్ పెట్టారని చెబుతున్నారు. అలా అన్ని భాషల్లో పలకడానికి వీలుగా ఉంటుందని అలాంటి నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. కానీ వారి ఉద్దేశం ఏంటి అనేది క్లియర్ గా తెలియదు. దీనిపై రిలీజ్ కు ముందే మేకర్స్ క్లారిటీ ఇస్తారేమో వేచి చూడాలి.

# మరో ఘాటైన లుక్కుతో సుప్రిత సెల్ఫీ మ్యాజిక్



సుప్రిత నాయుడు టాలీవుడ్లో నటిగా ఎంట్రీ ఇవ్వకముందే తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న అందాలవాణి. క్యారెక్టర్ ఆర్టిస్ట్ సురేఖ వాణి కూతురిగా సోషల్ మీడియాలో బాగా క్రేజ్ అందుకున్న ఆమె పెద్ద ఎత్తున అభిమానులను సొంతం చేసుకుంది. ఎక్కువగా గ్లామరస్ ఫోటోషూట్లతో యూత్ మనసులు దోచేసింది. సుప్రిత మొదటగా మనీ మైండెడ్ గర్ల్ఫ్రెండ్ అనే షార్ట్ ఫిల్మ్ ద్వారా యాక్టింగ్లో అడుగుపెట్టింది. అక్కడి నుంచి ఆవర్స్ వర్సెస్ అదుర్స్, వెళ్లిపో, గాయత్రి పోతే పోవే వంటి అనేక కవర్ సాంగ్స్లో నటించి తనకంటూ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ని సృష్టించుకుంది. తాజాగా సుప్రిత ఇన్స్టాగ్రామ్లో షేర్ చేసిన ఫోటోషూట్లో తన గ్లామర్ షోతో అందరినీ మైమరిపించింది. బ్రౌన్ కలర్ డ్రస్లో సింప్లిసిటీని ప్రదర్శిస్తూ తన అటిట్యూడ్తో మెస్మరైజ్ చేసింది. "అందం అనేది రూపం కాదు.. అది ఒక అటిట్యూడ్" అంటూ ఫోటోకు క్యాప్షన్ ఇచ్చి, తన ధైర్యాన్ని వెల్లడించింది. ఈ పిక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది, మరియు అభిమానులు పాజిటివ్ కామెంట్స్తో ఫోటోను ప్రశంసిస్తున్నారు. సుప్రిత ప్రస్తుతం టాలీవుడ్లో తన తొలి సినిమా కోసం శ్రమిస్తోంది. బిగ్ బాస్ 7 రన్నరప్ అమర్ దీప్తో ఇప్పటికే ఒక సినిమా చేసింది. ఇక త్వరలో ఒక యువ నటుడితో నటించినున్నట్లు తెలుస్తోంది. ఒక సినిమా ఆమె కెరీర్లో మొదటి మైలురాయి నిలవనుందట. షూటింగ్ పిక్స్ను సోషల్ మీడియాలో పంచుకుంటూ, పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్ వివరాలను షేర్ చేస్తూ అభిమానులతో టచ్లో ఉంటోంది. సుప్రిత సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు యాక్టివ్గా ఉంటూ, కొత్త ఫోటోషూట్లతో తన ఫాలోవర్లను ఆకర్షిస్తోంది. ఫోటోలోని లుక్, ఆమె చూపులు నెటిజన్లను ఓ రేంజ్లో ఆకర్షించాయి. సరికొత్త ఔట్ఫిట్స్, స్టైల్ మరియు ధైర్యం చూపిస్తూ, సుప్రిత మరింత ఫ్యాన్ బేస్ను సంపాదిస్తోంది. మరి ఆమె ఇండస్ట్రీలో ఎలాంటి అవకాశాలు అందుకుంటుందో చూడాలి.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330